క్లుప్తంగా

ఈవీఎంల వినియోగంపై అవగాహన

రాయవరం: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు వేసే విధానంపై రెవెన్యూ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో తహసీల్దారు కేజే ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో ఈ అవగాహనా కార్యక్రమం చేపట్టారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవగాహన కల్పిస్తున్నట్టు తహసీల్దారు ప్రకాష్‌బాబు తెలిపారు. ఎలక్టోరల్ అధికారి కె.ప్రభాకర్ ఈవీఎం పనిచేసే విధానాన్ని, ఓటు వేసే సమయంలో ఈవీఎంను ఎలా వినియోగించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, మాక్ పోలింగ్ నిర్వహించారు. తహసీల్దారు మాట్లాడుతూ మండలంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాల పరిధిలో నూతన ఓటర్లకు, వృద్ధులకు ప్రధానంగా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, వీఆర్వోలు సునీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి


తరచుగా లోపాలకు గురవుతున్న పాత ట్రాన్స్‌ఫార్మర్

కె.గంగవరం: మండలంలోని అద్దంపల్లి పంచాయతీ శివారు వట్రపూడిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గత కొంత కాలంగా గ్రామ ప్రారంభంలో ఏర్పాటు చేసిన పాత ట్రాన్స్‌ఫార్మర్ తరచుగా లోపాలు వస్తున్నాయని దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. గత వారం రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్‌కు లోపాలు తలెత్తడంతో విద్యుత్ లేక నానా ఇబ్బందులు పడ్డామని ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేస్తే వచ్చి మరమ్మతులు చేసి విద్యుత్ పునరుద్ధరించారన్నారు. నిత్యం ట్రాన్స్‌ఫార్మర్‌కు లోపం రావడంతో రాత్రి మొత్తం విద్యుత్ లేదని వారు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి పాత ట్రాన్స్‌ఫార్మర్ స్థానే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాలుగో రోజుకు చేరిన ఉద్యోగుల సమ్మె


ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

రామచంద్రపురం: డిమాండ్ల సాధనకై దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరుకుంది. ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సీపీఐ నాయకులు పెద్దిరెడ్డి రాము ప్రారంభించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులంతా తమ డిమాండ్లకు అనుగుణంగా నినాదాలు చేశారు. ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు గొర్రెల రాము, మందపల్లి బ్రహ్మానందంల ఆధ్వర్యాన నాట్యమండలి సభ్యులంతా సమ్మెను ఉత్తేజపరుస్తూ గీతాలను ఆలపించి సభ్యులను ఉత్తేజపరిచారు. అధికారులంతా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి శత విధాలా ప్రయత్నిస్తున్నప్పటికీ గ్రామీణ తపాలా ఉద్యోగులు పూర్తిగా సమ్మెలో పాల్గొంటున్నట్లు యూనియన్ నాయకులు ఎస్‌వీబీ మునేశ్వరరావు వై.స్వర్ణను రాజు, వై.కామేశ్వరి, జి.రామకృష్ణ చౌదరి, పెంకే గణేష్‌కుమార్, బి.వీరయ్యచౌదరి, సీహెచ్ ప్రశాంత్‌లు తెలియజేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.


ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి


ఎంపీడీఓ కీర్తి స్పందనకు వినతిపత్రం ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు

రామచంద్రపురం రూరల్: ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రామచంద్రపురం మండల ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం రామచంద్రపురం ఎంపీడీఓ ఎన్.కీర్తి స్పందన, ఏపీఓ జి.అరుణకుమారిలకు వినతి పత్రాలు అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర(సీఐటీయూ) యూనియన్ పిలుపు మేరకు డిసెంబరు 18న కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా, జనవరి 5న చలో విజయవాడ కార్యక్రమాలకు తరలి వెళుతున్నందున ఆ రెండు రోజులు విధులకు హాజరుకామని తెలియజేశారు.

ఆధ్యాత్మికం విరబూసే ధనుర్మాసం

- పవిత్ర మాస పూజలకు సర్వం సిద్ధం
- ప్రసిద్ధి చెందిన నవ జనార్దనాలయాలు
- వీటిలో నాలుగు మండపేట నియోజకవర్గంలోనే..
- 17న నెలవంకతో ప్రారంభం
- జనవరి 14 వరకూ ప్రత్యేక పూజలు


కోరుమిల్లిలోని జనార్దన స్వామివారు


కపిలేశ్వరపురంలో..


మాచరలో..

కపిలేశ్వరపురం: జనార్దనుడు.. స్వయంగా నారద మహాముని నదీతీర ప్రాంతంలో ప్రతిష్ఠించిన నేపథ్యంలో నియోజకవర్గంలో ప్రాధాన్యం సంతరించుకున్న దేవతామూర్తి. ధనుర్మాసంలో ఆయనకు సేవ చేసేందుకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో పలు గ్రామాల్లో ధనుర్మాస పూజా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలో ప్రధానాలయాల్లో 17న తెల్లవారుజాము నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభిస్తున్నట్టు అర్చకులు చెబుతున్నారు.

నాలుగు ఆలయాలు ఇక్కడే..

గోదావరి పరివాహక ప్రాంతాల్లో నారదముని ప్రతిష్ఠించిన నవ జనార్దన స్వామి విగ్రహాల్లో నాలుగు మండపేట నియోజకవర్గంలోనే ఉన్నాయి. మండల కేంద్రమైన కపిలేశ్వరపురంలో ఆరో జనార్దనుడు పద్మాసన ముద్రలోనూ, మాచరలో ఏడో జనార్దనుడు జ్వాలాముద్రలోనూ, కోరుమిల్లిలో ఎనిమిదో జనార్దనుడు సాధక ముద్రలోనూ, నియోజక కేంద్రమైన మండపేటలో ఐదో జనార్దనుడు భోగముద్ర ముద్రలోనూ ఉంటారు. మిగిలిన ఆలయాల్లో రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరంలో ఒకటో జనార్దనుడు బ్రహ్మచారి ముద్రలోనూ, ఆలమూరు మండలంలోని మడికిలో రెండో జనార్దనుడు సుదర్శన ముద్రలోనూ, జొన్నాడలో మూడూ జనార్దనుడు అభయ ముద్రలోనూ, ఆలమూరులో నాలుగో జనార్దనుడు అభయ ముద్రలోనూ దర్శనమిస్తారు.

ఆలయాల్లో ఏర్పాట్లు

మండపేట కలువ పువ్వు సెంటర్, ద్వారపూడి ఆలయాల సముదాయంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లోనూ, రాయవరం మండలంలోని పలు గ్రామాల్లోని వైష్ణవాలయాల్లోనూ ధనుర్మాస పూజలు విశిష్టంగా చేస్తుంటారు. కపిలేశ్వరపురం మండలంలోని టేకిలోని భూసమేత వేంకటేశ్వర స్వామి ఆలయం, అంగరలోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయం, అంగర, వెదురుమూడి, నల్లూరు, కాలేరు, గ్రామాల్లోని వేణుగోపాలస్వామి ఆలయాల్లో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ధనుర్మాసం అనగానే వేద పండితులు మరింత నిష్ఠగా ఉంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ స్వామి సేవలో తరిస్తుంటారు. భక్తులు పూజలు, అభిషేకాలు చేస్తుంటారు. వేద పండితులు ఉదయాన్నే తీర్థం బిందెలతో ఊరేగి, ఆలయంలో స్వామికి విశేష జలాలతో అభిషేకం చేయడంతో ధనుర్మాసం పూజలు ప్రారంభమవుతాయి.

పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలి

శ్రీకృష్ణకు ఎమ్మెల్సీ తోట అభినందన


మండపేటలో శ్రీకృష్ణను అభినందిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం (మండపేట): విద్యార్థుల ఉజ్వల భవిత కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పాటుపడాలని పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఎంపికైన చోడే శ్రీకృష్ణకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సూచించారు. పెద్దఎత్తున తన అనుచరులతో శ్రీకృష్ణ శుక్రవారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు గుర్తింపు ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ ఆయనను సత్కరించారు. శ్రీకృష్ణ యూత్ సభ్యులు.. ఎమ్మెల్సీ తోటనూ, శ్రీకృష్ణను గజమాలతో సత్కరించారు. శ్రీకృష్ణ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చూపుతున్న చొరవ తనలాంటి వారికి ఉత్సాహాన్నిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండపేట శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, పార్టీ నాయకులు దుగ్గిరాల రాంబాబు, లేగా వెంకన్న, మల్లేశ్వరరావు, పిఠాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం


యండగండిలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు

కె.గంగవరం: సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. మండలంలోని యండగండిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ మనకు మంచి చేస్తున్న జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకునే బాధ్యత మనందరిపైనా ఉందని వివరించారు. చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి నాడు–నేడులో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. నాడు ఆరోగ్యశ్రీ పెట్టి పేదలకు వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఆయన బాటలోనే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఇచ్చినా.. ఇవ్వని ఎన్నో హామీలను సీఎం జగన్ అమలు చేసి చూపించారని తెలిపారు. టీడీపీ, జనసేన పార్టీల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరు శాతం అందించారని చెప్పారు. పేదల అభివృద్ధికి కృషి చేసిన జగన్‌ను మళ్లీ రాష్ట్రానికి కావాలని సూచించారు. అనంతరం సచివాలయం వద్ద గ్రామంలో ప్రజలు పొందిన సంక్షేమ లబ్ధి వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ చోడే గోవిందరాజు(దత్తుడు), సచివాలయ మండల కన్వీనర్ తోకల శ్రీను కన్వీనర్ సాదా నారాయణరావు, ఈఓపీఆర్డీ నాగేంద్ర, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరజీవి సేవలు చిరస్మరణీయం


రాయవరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరమణ తదితరులు


కపిలేశ్వరపురం ఎంపీడీఓ కార్యాలయంలో మహనీయులకు నివాళులర్పిస్తున్న అధికారులు

రాయవరం: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందని, తద్వారా ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవం ఇనుమడించిందని ఎంపీపీ నౌడు వెంకటరమణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ఎంపీడీఓ కొవ్వూరి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన అమరజీవి అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి శ్రీనివాసు, ఎంఈఓ వై.సూర్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

కపిలేశ్వరపురం: దేశ చరిత్రలో మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కార్యాలయ ఏఓ ఎంవీ ప్రకాష్, హౌసింగ్ ఏఈ పీవీఎస్ఎన్ మూర్తి, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు.

డివిజన్ పరిధిలోని పీహెచ్‌సీలపై సమీక్ష


రామచంద్రపురంలో పీహెచ్‌సీలపై సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారులు

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురం డివిజన్ పరిధిలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీ)ల పనితీరుపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, జిల్లా ఎఫ్‌డీపీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుమలతలు రామచంద్రపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించి చిన్నారుల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో గుర్తించిన రిఫరల్ కేసులను సబంధిత నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపించి ఫాలోఅప్ సేవలను అందించాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమీక్షలో భాగంగా లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడిన ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను అంగన్‌వాడీ కేంద్రాల్లోను, పాఠశాలల్లోను అందుబాటులో ఉంచాలని కోరారు. హైరిస్క్ గర్భిణులను సకాలంలో గుర్తించి మెరుగైన సేవలందించాలని తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లలకు జీరో డోస్ వ్యాక్సిన్ నూటికి నూరు శాతం వేయాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో 17 పీహెచ్‌సీల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురానికి అయోధ్య రాముని అక్షతలు


కపిలేశ్వరపురం చేరుకున్న ప్రచార సామగ్రితో నాయకులు

కపిలేశ్వరపురం: జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు తగిన సామగ్రి కపిలేశ్వరపురం గ్రామానికి చేరుకున్నట్టు విశ్వహిందూ పరిషత్ నాయకులు రుద్రయ్యశర్మ, చక్రవర్తి, కాగిత శ్రీనివాస్, కామిని అచ్యుత తెలిపారు. అయోధ్యలోని శ్రీరామమందిరం నుంచి శ్రీరాముని ఫోటోలు, అక్షతలు, కలశం, ప్రసాదం తీసుకొచ్చినట్టు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు కరపత్రాలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. జనవరి 1 నుంచి 15 వరకూ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. గ్రామాల్లోని రామాలయాల్లో అఖండ భజనలు, సుందరకాండ పారాయణ, రామ నామ జపాలు, పూజలు జరిపి ప్రసాద వితరణ చేయాలన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామాల అభివృద్ధి


పాలతోడు గ్రామ పర్యటనలో పాల్గొన్న నాయకులు

కపిలేశ్వరపురం (మండపేట): సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు వక్తలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల సేవల మెరుగుదలే ఇందుకు నిదర్శనమని వారన్నారు. మండపేట మండలం పాలతోడులో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు మాట్లాడారు. నాయకులు కురుపూడి రాంబాబు, పిల్లా సూరిబాబు, అరవరాజు, అడ్డాల రామరాజు, తుమ్మా వీరబాబులతో కలిసి గ్రామంలో పర్యటించారు. మండలంలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీడీఓ ఐదం రాజు వివరించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ


దివ్యాంగురాలికి దుప్పటి అందజేస్తున్న సీఐ క్రాంతికుమార్

అమలాపురం టౌన్: శ్రీస్వామి వివేకానంద యోగాశ్రమం ఆధ్వర్యంలో పేదలు, దివ్యాంగులు, యాచకులకు ఐదు రోజుల నుంచి 500దుప్పట్లు పంపిణీ జరుగుతోంది. అమలాపురంతో పాటు అంబాజీపేట, కొత్తపేట ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ యోగాశ్రమ గురువు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. అమలాపురంలో సీఐ టి.కాంత్రికుమార్ చేతుల మీదుగా దివ్యాంగులకు దుప్పట్లు అందజేశారు.

హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే..


చెల్లూరులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు తదితరులు

రాయవరం: ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండపేట ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చెల్లూరులో శుక్రవారం పార్టీ నేత పాలిక గోవిందు ఆధ్వర్యంలో జరిగిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చిక్కాల శ్రీరాములు, మండల సచివాలయ కమిటీ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు నల్లమిల్లి వెంకటరెడ్డి, పిల్లి సుబ్రహ్మణ్యం, కోటి అంబేద్కర్, యనమదల దొరబాబు, యనమదల త్రిమూర్తులు, కురుపూడి రాము, కొమరపు రాజారత్నం, బొక్కా సత్యనారాయణ, కోట మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కుళాయి కనెక్షన్ల తొలగింపు

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ కొత్తకోరంగిలో 25 అక్రమ కుళాయి కనెక్షన్‌లను అధికారులు శుక్రవారం తొలగించారు. పలుచోట్ల కుళాయిల నుంచి తాగునీరు సక్రమంగా అందకపోవడంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు సర్పంచ్ పెయ్యల మంగేష్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది అక్రమ కుళాయి కనెక్షన్‌లను గుర్తించారు. ఈఓపీఆర్డీ మల్లాడి భైరవమూర్తి, పంచాయతీ కార్యదర్శి ఎ.రామరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి టి.మారుతీరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు క్రాంతి, దుర్గాప్రసాద్‌లతో పాటు వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి స్వయంగా పరిశీలించారు. అనుమతులు లేకుండా వేసుకున్న అక్రమ కుళాయి కనెక్షన్‌లను తొలగించి డమ్మీలు వేశారు. నాలుగు నీటి పంపింగ్ మోటార్‌లను స్వాధీనం చేసుకున్నారు. పంచాయతీ అనుమతులు లేకుండా కుళాయి కనెక్షన్లు వేసుకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

హెపటైటిస్ వైరస్‌తో జాగ్రత్త

అమలాపురం టౌన్: హెపటైటిస్ వైరస్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ వైరస్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ సూరపనేని అన్నారు. ఈ వైరస్‌ను ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో హెపటైటిస్ నిర్మూలనపై శుక్రవారం జరిగిన ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నీలిమ మాట్లాడారు. దాదాపు 30 నుంచి 40 ఏళ్ల కిందట ఇళ్లకు వచ్చే సంచి డాక్టర్లు ఇంజెక్షన్లు చేసేటప్పుడు సిరంజీలకు స్టెరిలైజేషన్ చేయకపోవడం వల్ల పాత తరం వారిలో ఆ వైరల్ మూలాలు ఇప్పుడు బయట పడుతున్నట్లు సర్వేలో గుర్తించామని డాక్టర్ నీలిమ తెలిపారు. ఇది రక్తం ద్వారా సునాయాసంగా ఓ అంటు వ్యాధిలా మనిషి నుంచి మనిషికి సంక్రమించి వ్యాప్తి చెందుతుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల్లో ఎవరికి సోకినా అది ఇద్దరికీ సంక్రమిస్తుందన్నారు. అలాంటి వారు తక్షణమే పరీక్షలు చేయించుకుని వ్యాక్సిన్ వేయించుకుని మందులు వాడాలని సూచించారు. ఇవన్నీ ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తోందని చెప్పారు. అనంతరం ఆమె డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావు, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ భారతలక్ష్మి, జిల్లా ఇమ్యూనైజేషన ఆఫీసర్ బీవీవీ సత్యనారాయణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావు, ఆర్ఎంవో డాక్టర్ అనూష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ జిల్లాలో హెపటైటిస్ వైరస్ విస్తరణపై సమీక్షించారు. రాష్ట్రంలో గతంలో 13 మాత్రమే హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు ప్రభుత్వం 31 కేంద్రాలకు విస్తరించిందని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు పట్టణం సమీపంలో గల అబ్బిరెడ్డి రామదాసు కాలనీకి వెళ్లారు. ఇంటింటికి వెళ్లి వైరస్‌పై అవగాహన కల్పించారు.

బైక్‌ను కారు ఢీకొన్న ఘటనపై కేసు

రాయవరం: మోటార్ బైక్‌ను కారు ఢీకొన్న సంఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై జి.నరేష్ తెలిపారు. మండలంలోని కూర్మాపురం గ్రామానికి చెందిన సూరంపూడి ఈశ్వర్ తన అమ్మమ్మ వాసంశెట్టి మంగను బస్సు ఎక్కించేందుకు ఈ నెల 14న మోటార్ బైక్‌పై తీసుకువెళుతున్నాడు. చెల్లూరు వంతెన వద్ద వేగంగా వచ్చిన కారు మోటార్ బైక్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో ఈశ్వర్, మంగ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు రాయవరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేష్ తెలిపారు.

ఎమ్మెల్సీ సాబ్జీ మృతికి సంతాపం

కపిలేశ్వరపురం: పీడీఎఫ్ ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఉద్యమ నేత షేక్ సాబ్జీ మృతికి కపిలేశ్వరపురం మండలానికి చెందిన యూటీఎఫ్ నాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. సంఘ రాష్ట్ర నాయకులు డీవీ రాఘవులు, జిల్లా కార్యదర్శి పి.సురేంద్ర, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జువ్వల శ్రీనివాస్, ఇల్లూరి సూరిబాబు.. సాబ్జీ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఉద్యమాలే ఊపిరిగా, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సాబ్జీ మరణం ఉద్యమానికి తీరని లోటన్నారు.

పోషకాహారం లోపం తలెత్తకుండా చర్యలు


ద్రాక్షారామలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరుస్తున్న అధికారులు

రామచంద్రపురం రూరల్: అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె నేపథ్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపం తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మహిళా సంరక్షణా కార్యదర్శుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించేలా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు గ్రామాల్లో తాళాలు వేసిన అంగన్‌వాడీ కేంద్రాలను ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో తెరిపించారు. ద్రాక్షారామలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అమ్మాజీ, ద్రాక్షారామ పంచాయతీ కార్యదర్శి వలివేటి సూర్య సుబ్రహ్మణ్యం, వీఆర్‌ఓ సాయి, మహిళా సంరక్షణ కార్యదర్శి రెడ్డి మణి తదితరులు గ్రామ పరిధిలోని 8 అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం తెరిపించారు.

రేపు డీఎస్ నకారా జయంతి

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న డీఎస్ నకారా జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవళ్ల సత్యనారాయణ, పెంకే గోవిందరావు శుక్రవారం తెలిపారు. పట్టణంలోని నాళంవారి సత్రంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల స్వాధీనం


స్వాధీనం చేసుకున్న కోరుమిల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్

కపిలేశ్వరపురం: సమ్మె నేపథ్యంలో మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను తహసీల్దార్ కొమరం సూర్యారావు, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, సీడీపీఓ అధికారి గజలక్ష్మి ఆదేశాల మేరకు గ్రామాల్లోని నిర్దేశిత అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గర్భిణులు, చిన్నారులకు సేవలందించే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలపై సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగిస్తూ కేంద్రాలను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

యానాం: నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతపై ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం ఆర్ఏఓ మునిస్వామి తనిఖీలు చేశారు. స్థానిక ఎమ్‌జీజీ, రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం హైస్కూళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించారు. పప్పు టమాటా కూర నీరులాగా ఉందని విద్యార్థులు తెలిపారు. దీంతో ఆయన స్పందించి సెంట్రల్ కిచెన్ ఇన్‌చార్జి పాము సత్యనారాయణకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత కలిగి రుచికరంగా ఉండాలని సూచించారు.

చిత్రకారుడు అంజికి సత్కారం


చిత్రకారుడు అంజిని సన్మానిస్తున్న సభ్యులు

కాట్రేనికోన: ప్రముఖ చిత్రకారుడు, చలన చిత్ర దర్శకుడు, పద్మశ్రీ సత్తిరాజు లక్ష్మీనారాయణ (బాపు) జయంతిని పురస్కరించుకుని పాలకొల్లులో బాపు విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన చిత్రకారులు ఉదయ్‌కుమార్, కట్టా మహేష్, నీలకమల్ మూర్తి, మండలానికి చెందిన ఆకొండి అంజి చిత్రకళా పోటీల్లో పాల్గొని బాపు చిత్రాలను గీశారు. ఈ మేరకు శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అంజి అందుకున్నారు. అనంతరం అంజిని సత్కరించారు.